క్లుప్తంగా

నేటి నుంచి సంగీత, నృత్య మహోత్సవాలు

నెల్లూరు(బృందావనం): నగరంలోని ఎస్వీబీ ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలో యువ జన సంగీత, నృత్య మహోత్సవాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఈ నెల పది వరకు నిర్వహించనున్నామని ప్రిన్సిపల్ సాయి బాబా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోజూ సాయంత్రం 4.30 నుంచి 6.30 వరకు గాత్రకచేరి, నృత్య ప్రదర్శనలను నిర్వహిం చనున్నామని పేర్కొన్నారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన

నెల్లూరు రూరల్: నగరంలోని కొండ్లపూడిలో అగ్నికుల క్షత్రియుల సంఘ భవనానికి శంకు స్థాపనను ఆదివారం చేపట్టారు. ఈ సందర్భం గా నేతలు మాట్లాడారు. నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ సహకారంతో సంఘానికి స్థలాన్ని అప్పగించారని చెప్పారు. దీంతో భవన నిర్మాణాన్ని చేపట్టనున్నామని వివరించారు.

యూటీఎఫ్ నేతల నిరసన

నెల్లూరు(టౌన్): సీపీఎస్ రద్దు కోరుతూ నగ రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో నేతలు నిరసన దీక్షను ఆదివారం చేపట్టారు. యూటీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చలపతిశర్మ, శేషు, జిల్లా సహాధ్యక్షుడు అచ్చయ్య, కార్యదర్శి ఖాజావలీ, నేతలు హరిబాబు, శ్రావణ్‌కు మార్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది మృతి


వెంకటసుబ్బుశర్మ (ఫైల్)

నెల్లూరు(లీగల్): నెల్లూరు బార్ అసోసి యేషన్ సభ్యుడు, సీని యర్ న్యాయవాది వెం కటసుబ్బుశర్మ (67) అనారోగ్యంతో బాధప డుతూ ఆదివారం మృ తి చెందారు. ఈయన మృతికి బార్ అసోసి యేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉమా మహేశ్వరరెడ్డి, శ్రీధర్ సంతాపం తెలియజే శారు. వెంకటసుబ్బుశర్మ భార్య నిర్మల సైతం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు.

ఎస్పీడీసీఎల్ డైరెక్టర్‌కు మాతృ వియోగం


వాసుదేవమ్మ (ఫైల్)

నెల్లూరు(వీఆర్సీసెం టర్): ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్‌ఆర్డీ) సుబ్బరాజు తల్లి వాసుదేవమ్మ (85) నగరంలోని శోధ న్‌నగర్‌లో గల స్వగృ హంలో ఆదివారం మృ తి చెందారు. ఆమె పార్థివదేహానికి పలువురు నివాళులర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పేదలకు మందుల అందజేత



నెల్లూరు(బృందావనం): వికాస్ ఆరోగ్య దీపిక పథకంలో భాగంగా పేదలకు మందులను వికాస్ ప్రజాహిత సేవా సమితి అధ్యక్షుడు, 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. బాలాజీ నగర్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దాతలు వివేకానందరెడ్డి, ప్రసాద్‌రావు, అశోక్ చేయూత నందించారని తెలిపారు. డివిజన్ పరిధిలోని పేదలకు రూ.50 వేల విలువజేసే మందులను ప్రతి నెలా అందజేస్తున్నామని పేర్కొన్నారు.

గన్‌మెన్లు నాకు వద్దు

నెల్లూరు రూరల్: గన్‌మెన్లు తనకు వద్దని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరా టం చేసే తనకు ఎలాంటి రక్షణ అవసరం లేదని చెప్పారు.

దాడి కేసు నమోదు

నెల్లూరు(క్రైమ్): దాడి చేస్తుండగా అడ్డుకున్నా రనే అక్కసుతో మహిళపై కొందరు దాడికి పాల్ప డిన ఘటనపై వేదాయపాళెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. ఇందిరమ్మ కాలనీకి చెందిన అనిత మినీబై పాస్‌లోని అనిల్ గార్డెన్స్ సమీపంలో చేపల వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వరు సకు కుమారుడు శ్రీరామ్ ఆమెతో పాటు వ్యాపారం చేస్తున్నారు. పాత గొడవలను మనస్సులో పెట్టుకొని కొండాయపాళేనికి చెందిన ప్రవీణ్ తన అనుచరులతో వచ్చి శ్రీరామ్‌పై దాడి చేస్తుండగా అనిత అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహా నికి గురైన నిందితులు ఆమెపై సైతం దాడి చేశారు. గాయపడిన ఆమె జీజీహెచ్‌లో చికిత్స నిమిత్తం చేరారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వివాహిత అదృశ్యం

నెల్లూరు(క్రైమ్): వివాహిత అదృశ్యమైన ఘట నపై సంతపేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. కాక ర్లవారి వీధికి చెందిన ఓ మహిళ తన భర్తను, పిల్లలను వదిలేసి ఇంటి నుంచి శనివారం వెళ్లిపోయారు. గాలింపు చర్యలు చేపట్టినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు భర్త ఫిర్యాదు చేశారు.

వేడుకగా సత్యనారాయణ వ్రతం


వ్యాసరాజ మఠంలో..


కృష్ణ మందిరంలో..

నెల్లూరు(బృందావనం): మాఘ పౌర్ణమిని పురస్క రించుకొని సంతపేటలోని వ్యాసరాజ మఠం ప్రాంగణంలో గల సత్యనారాయణస్వామి దేవస్థానంలో సత్యనారాయణ వ్రతాన్ని భక్తిశ్రద్ధ లతో ఆదివారం నిర్వహించారు. దేవస్థాన ప్రధానార్చకుడు వైభవాచార్ ఆధ్వర్యంలో విశేష పూజలను జరిపారు. ఉభయకర్తలుగా మమత, అశోక్‌రెడ్డి దంపతులు వ్యవహరించారు. దేవస్థాన గౌరవ కార్యనిర్వాహకులు సుజాతరావు, మఠం మేనేజర్ సుధా రవీంద్రబాబు, తదితరులు పర్యవేక్షించారు.

• వేదాయపాళెంలోని మహాత్మాగాంధీనగర్ గల కృష్ణ మందిరంలో సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. మందిర ప్రధానార్చకుడు శ్రీనివా సాచార్యులు ఆధ్వర్యంలో వ్రతాన్ని జరిపారు. మందిర ధర్మకర్త వెంకటేశ్వర్లు, మందిర కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, వేణుబాబు, ప్రధాన కార్యదర్శి సుబ్బరామరాజు, కోశాధికారి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు సిద్ధార్థ, రజనీకాం తమ్మ, నిర్మలమ్మ, విజయకుమార్‌రెడ్డి, వాణిమ ల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చండీహోమం



నెల్లూరు(బృందావనం): మాఘ పౌర్ణమిని పురస్క రించుకొని మూలాపేటలోని శంకరమఠంలో చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. కంచికామకోటి పీఠానికి చెందిన వేదపండితుడు సోమేశ్వరశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను జరిపారు. ఉభయకర్తలుగా సాయికుమార్ దం పతులు వ్యవహరించారు. మఠం నిర్వాహకులు నందకిషోర్, ఉషాకుమారి దంపతులు పర్యవేక్షిం చారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ


ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన వేణుగోపాల్

నెల్లూరు(క్రైమ్): సంతపేట ఎస్సైగా వేణుగోపాల్ బాధ్యతలను ఆదివారం స్వీకరించారు. అనంతరం స్థానిక ఇన్‌స్పెక్టర్ అన్వర్‌బాషా, నగర డీఎస్పీ శ్రీని వాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. ఉన్నతాధికారుల సలహాలు, సూచనలను పాటిస్తూ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపడతామని చెప్పారు.

గిరిజన ఉద్యోగులకు సన్మానం



నెల్లూరు(వేదాయపాళెం): గిరిజన ఉద్యోగులకు రిజ ర్వేషన్‌ను పది శాతానికి పెంచాలని యానాది గిరిజన ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు కేశ వరామ్ కోరారు. గణతంత్ర దినోత్సవాన్ని పుర స్కరించుకొని కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్న గిరిజన ఉద్యోగులకు అభినందన సభను సుబేదారుపేటలోని వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించారు. అనంతరం గిరిజన ఉద్యోగులను సత్కరించారు. ఉద్యోగ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు సుబ్బారావు, చెంచయ్య, రాజమౌళి, మురళి, రవీంద్ర, యానా దుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పెంచలయ్య, వెంకటేశ్వర్లు, ఉషా, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సంఘ వ్యవస్థాపక దినోత్సవం రేపు

నెల్లూరు(బృందావనం): బ్రాహ్మణ సేవా సంఘ బాలాజీనగర్ శాఖ వ్యవస్థాపక దినోత్సవాన్ని కురువాడ లలితమ్మ కల్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం నిర్వహించనున్నామని సంఘ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు సత్యనారాయణమూర్తి, కాంతారా వు ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. పలువుర్ని సత్కరిం చనున్నా మని చెప్పారు. కార్యక్ర మానికి భారీగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

ఆహార పొట్లాల పంపిణీ

నెల్లూరు(బృందావనం): నగరంలోని వివిధ ప్రాం తాల్లో ఉన్న పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు ఆహార పొట్లాలు, ఆర్థిక సాయాన్ని కేతా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుబ్బారావు ఆధ్వర్యంలో ఆదివారం అందజే శారు. తన తండ్రి కేతా అంకుల్ వర్ధంతిని పుర స్కరించుకొని కార్యక్రమాన్ని చేపట్టామని సుబ్బా రావు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని రేబాల హాస్పిటల్ సబ్‌స్టేషన్ పరి ధిలో గల ఫీడర్‌లో నూతన కండక్ట ర్లను ఏర్పాటు చేయనున్న నేపథ్యం లో పలు ప్రాంతాల్లో విద్యుత్ సర ఫరా సోమవారం ఉండదని స్టోన్ హౌస్‌పేట ఏఈ సుకుమార్ ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ లేఅవుట్, ఉస్మాన్‌సాహె బ్‌పేట, శివాలయంవీధి, తదితర ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుం చి మధ్యా హ్నం 2.30 వరకు సరఫరా ఉండదని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రంగడికి బంగారు గరుడసేవ



నెల్లూరు(బృందావనం): వ్యాస పౌర్ణమిని పురస్కరించుకొని నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో బంగారు గరుడసేవను నేత్రపర్వంగా ఆదివారం నిర్వహించారు. దేవస్థాన ప్రధానార్చ కులు జగన్నాథాచార్యులు, సుదర్శనాచా ర్యులు ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈఓ వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి చైర్మన్ శివకుమార్ ఆచారి, తదితరులు పర్యవేక్షించారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థిని ప్రతిభ



నెల్లూరు(వేదాయపాళెం): జిల్లా స్థాయిలో నిర్వహిం చిన ఎమ్మెస్పీఎస్ఈ టాలెంట్ టెస్ట్‌లో వేదాయపా ళెంలోని సాయి మహావిద్యాలయ స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి నిషిత ద్వితీయ స్థానాన్ని సాధించారని కరస్పాండెంట్ నారాయణ తెలిపారు. పురమందిరంలో ఆదివారం నిర్వహించిన ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో విద్యార్థికి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పరీక్షకు 150 ప్రైవేట్ స్కూళ్లకు చెందిన ఐదు వేల మంది విద్యార్థులు హాజరుకాగా, నిషిత రెండో స్థానంలో నిలవడం గర్వకారణమని చెప్పారు.

క్రైమ్ కార్నర్

కార్యాలయం తెరవనీయకుండా అడ్డగింత

నెల్లూరు(క్రైమ్): కార్యాలయాన్ని తెరవనీయకుం డా అడ్డుకున్న వ్యక్తిపై సంతపేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. సంతపేటలోని గోపీ సెంటర్‌కు చెందిన రంగాకు బీఈడీ కళాశాల రోడ్డులో కార్యాలయం ఉంది. ఈద్గామిట్టకు చెందిన ఆసిఫ్ శనివారం ఈయనతో అకారణంగా గొడవ పెట్టుకొని కార్యా లయం ముందున్న ఫ్లెక్సీని చించేశారు. కార్యా లయాన్ని తెరిచేందుకు రంగా ఆదివారం వెళ్లగా, నిందితుడు అడ్డుకున్నారు. ఈ మేరకు ఆయన సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీ సులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): పెళ్లి చేసుకుంటానని బాలికను నమ్మించిన ఘటనలో నిందితుడ్ని చిన్నబజార్ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. రాజీవ్‌గృహకల్పలో నివాసం ఉంటున్న లక్ష్మి కుమార్తెను అదే ప్రాం తానికి చెందిన షరీఫ్ పెళ్లి పేరిట నమ్మించి మోసగించారు. ఈ మేరకు చిన్నబజార్ ఇన్‌స్పె క్టర్ సురేంద్రబాబుకు బాధితురాలు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు నిందితుడిపై పోక్సో కేసును ఎస్సై లతీఫున్నీసా నమోదు చేశారు. నిందితుడ్ని అతని ఇంటి వద్దే అరెస్ట్ చేశారు.

మహిళపై దౌర్జన్యం

నెల్లూరు(క్రైమ్): గొడవ చేయొద్దన్న మహిళపై ఓ వ్యక్తి దౌర్జన్యానికి పాల్పడిన ఘటన బంగ్లాతో టలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. బంగ్లాతోటలో హసీనా నివాసం ఉంటున్నారు. నివాసం పక్కనే ఉంటున్న బాబు మద్యం మత్తులో ఆమె ఇంటి వద్ద గొడవ చేయసాగారు. గొడవ చేయొద్దని ఆమె సూచిం చగా, ఆగ్రహానికి గురైన బాబు ఆమెపై దౌర్జన్యం చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నవా బుపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

రిక్షా పుల్లర్ మృతి



నెల్లూరు(క్రైమ్): గుర్తుతెలియని రిక్షా పుల్లర్ (60) మృతి చెందిన ఘటన రైల్వేస్టేషన్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. వివరాలు.. రైల్వేస్టేషన్ పరి సర ప్రాంతాల్లో నాలుగేళ్లుగా రిక్షా నడుపుకొని రాత్రి వేళ అదే రిక్షాలో సదరు వ్యక్తి నిద్రిం చేవారు. ఈ క్రమంలో నెల్లూరు రైల్వేస్టేషన్ పడమర వైపున తన రిక్షాలోనే ఆయన మృతి చెం దారు. గమనించిన స్థానికులు సంతపేట పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రాజేష్ ఘటన స్థలా నికి చేరుకొని మృతదే హాన్ని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాం టి వివరాలు లభ్యం కాలేదు. దీంతో మృత దేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలిం చారు. స్థానిక వీఆర్వో శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సంతపేట పోలీసులను సంప్రదిం చాలని ఆయన కోరారు.

బైక్ దహనం

నెల్లూరు(క్రైమ్): ఇంటి పక్కన నిలిపి ఉంచిన బైక్‌ను గుర్తుతెలియని దుండగులు దహనం చేసిన ఘటనపై చిన్నబజార్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేర కు.. కొండదిబ్బలోని మహాలక్ష్మమ్మ ఆలయ సమీపంలోని ప్రాంతంలో రఫీ నివాసం ఉం టున్నారు. తన బైక్‌ను గుడి పక్కన శనివారం నిలిపారు. ఈ క్రమంలో గుర్తుతెలియని దుం డగులు బైక్‌కు నిప్పంటించారు. దీంతో బైక్ పూర్తిగా కాలిపోయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై సైదులు కేసు దర్యాప్తు చేస్తు న్నారు.